



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శుక్రవారం 20 జూన్ 2025

పేజీలు - 10


# ఇక.. సంస్థాగతంపై ఫోకస్

జూన్ 30 డెడ్‌లైన్



- నియోజక వర్గాలకు ప్రత్యేక పరిశీలకులు
- మండల, నియోజక వర్గ కమిటీలను నియమించాలి
- అనుబంధ విభాగాల కమిటీలు ఏర్పాటు చేయాలి
- జిల్లా కమిటీని సిఫార్సు చేయండి
- నెల చివరిలోపు డెడ్‌లైన్..
- టీడీపీ నేతలకు అధినేత, సీఎం చంద్రబాబునాయుడు స్పష్టమైన ఆదేశాలు
- జోరుగా నియోజక వర్గ స్థాయి సమావేశాలు

కడప బ్యూరో - మేజర్ న్యూస్

తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో భారీ ప్రక్షాళనకు ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే దిశగా అడుగులేస్తున్నారు. పార్టీ నియోజక వర్గ, మండల స్థాయి కమిటీలతో పాటు అనుబంధ విభాగాల కమిటీలను నియమించాలని ఎమ్మెల్యేలు, పార్టీ నియోజక వర్గ ఇంఛార్జిలకు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల చివరిలోపు డెడ్‌లైన్ విధించారు. ఆ తరువాత రాష్ట్ర కమిటీల నియామకం చేపడతామని ఆయన స్పష్టం చేశారు. కష్టపడి పని చేసే వారికి పార్టీ పదవులు కట్టబెట్టాలని చెప్పారు. నియోజక వర్గాలకు పరిశీలకులను నియమించారు. వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇంఛార్జ్‌లు సంస్థాగత ఎన్నికలపై దృష్టిసారించారు.

దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనంత సంస్థాగత బలం తెలుగుదేశం పార్టీ సొంతం. ఎన్నికల్లో ఇది నిరూపితం అవుతూనే ఉంది. పార్టీ సభ్యత్వ నమోదులో ఇది మరోసారి రుజువైంది. ప్రత్యర్థి పార్టీలు క్షేత్రస్థాయిలో టీడీపీతో పోటీ పడలేక చేతులెత్తేస్తున్నాయి. అందుకే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పార్టీని గ్రౌండ్‌లెవల్‌లో బలోపేతం చేసేందుకు నిత్యం కృషి చేస్తూనే ఉంటారు. అయితే పార్టీ కోసం పనిచేసే వారికి సంస్థాగతంగా సరైన గుర్తింపు లభించలేదనే వాదన వినిపిస్తూనే ఉంది. కొత్తవారు నియోజకవర్గ ఇంఛార్జిలు, ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ప్రతిసారి పార్టీ కోసం పని చేసే ముఖ్య కార్యకర్తలకు అన్యాయమే జరుగుతోంది. నియోజక వర్గ ఇంఛార్జి వారి అనుచరులను ప్రమోట్ చేస్తున్నారు తప్ప పనిచేసే వారికి గుర్తింపు ఇవ్వడటం లేదు. అందుకే చాలా మంది విధేయతగా పని చేసే కార్యకర్తలు ఎటువంటి పదవులు ఆశించకుండానే పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారు. గత ఐదేళ్ళగా పార్టీ సంస్థగత ఎన్నికలు నిర్వహించలేదు.

మిగతా 2పేజీలో

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

2లో



## శాంతి భద్రతలపై ప్రత్యేక నిఘా

జిల్లా ఎస్పీ ఇ.జి. అశోకుమార్



2లో

## యోగాతో ఇంటిల్లిపాదికీ యోగానందం

కడప నగర పాలక సంస్థ కమీషనర్ మనోజ్ రెడ్డి

కడప స్టేట్ గెస్ట్ హౌస్ ఎదుట మీడియా మిత్రులతో "ఫ్యామిలీ యోగా" కార్యక్రమం




3లో

## నాపై చేసిన ఆరోపణలపై రుజువుచేయాలి

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

వార్త 2 పేజీలో

## కార్పొరేషన్ సర్వసభ్య సమావేశానికి పటిష్ట బందోబస్తు

కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు వెల్లడి



3లో

## గండి ఆలయ పునః నిర్మాణ పనులపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం

కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

గత వైకాపా పాలనలో 95 శాతం పనులు పూర్తి

5 శాతం పెండింగ్ పనులు చేయలేక పోతున్న కూటమి ప్రభుత్వం



చక్రాయపేట, మేజర్‌న్యూస్: రాయలసీమ జిల్లాల్లోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం పునః నిర్మాణ పనులపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం ఎందుకు వహిస్తుందో అర్థం కావడం లేదని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గండి క్షేత్రాన్ని సందర్శించారు. అలాగే వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రిలోని సౌకర్యాలను, శానిటేషన్ సౌకర్యాలు, వార్డులలో పర్యటించి అందిస్తున్న చికిత్సను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, రోగులకు అందించే ఆహారంలో నాణ్యత పాటించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఎవరైన అసభ్యకరంగా ప్రవర్తించిన, రోగుల దగ్గర డబ్బులు డిమాండ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ శ్రీ వాణి, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## వెరిఫికేషన్ అధికారుల నిర్లక్ష్యం వలన తన కుమార్తెకు నష్టం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వెరిఫికేషన్ అధికారుల నిర్లక్ష్యం వలన తన కుమార్తె కు నష్టం వాటిల్లిందని నున్నా రాజేంద్ర ప్రసాద్ వాపోయారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 10వ తరగతి సమాధాన పత్రాల మూల్యాంకనంలో అన్యాయం జరగడంతో రీ వెరిఫికేషన్ కు దరఖాస్తు చేస్తే అందులోనూ అన్యాయమే జరిగిందని తెలిపారు. తన కుమార్తె ఎన్.గురుభవానీ నారాయణ హైస్కూల్ లో చదివిందని, 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 561 మార్కులు వచ్చాయని, అన్ని సబ్జెక్టులలో 95కు పైగా మార్కులు రాగా సైన్స్‌లో 84 మార్కులు మాత్రమే వచ్చాయని వివరించారు. అనుమానం వచ్చి రీ వెరిఫికేషన్ కు దరఖాస్తు చేశామని, సైన్స్ పేపర్ 2లో 36 మార్కులు వచ్చాయని, తమకు పిడిఎఫ్ కాపీ అందించగా సమాధాన పత్రంలో 17 బి 12 మార్కుల ప్రశ్నకు సమాధానం రాసినా పరిగణలోకి తీసుకోలేదని, మార్కులు వేయ లేదని తెలిపారు. రీ వెరిఫికేషన్ లోనూ ఆ సమాధానాన్ని పరిశీలించనే లేదని స్పష్టం చేశారు. ఆ సమాధానానికి మార్కులు వేసి వుంటే మరో 10 లేదా 11 మార్కులు పెరిగేవన్నారు. 10వ తరగతి బోర్డు అధికారులు పున: మూల్యాంకనం లోనూ తమ కుమార్తెకు అన్యాయమే చేశారన్నారు. అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బంది కరంగా మారుతోందన్నారు. ఇప్పటికైనా విద్యా శాఖా మంత్రి లోకేష్ తమకు న్యాయం చేయాలని కోరారు.

## శాంతి భద్రతలపై ప్రత్యేక నిఘా



**కలసపాడు, మేజర్‌న్యూస్:** జిల్లాలో మహిళలు బాలికలు విద్యార్థులపై లైంగిక దాడులు జరగకుండా ప్రత్యేకంగా శక్తి టీమ్ ను ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన కలసపాడు పోలీస్ స్టేషన్ ను అకాస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ జిల్లాలో శక్తి మాల్ అందుబాటులోకి తెచ్చామన్నారు. శక్తి టీమ్ లోని మహిళా పోలీసులు సీక్రెట్ గా విద్యాసంస్థలు ఆర్టీసీ బస్టాండ్ లో గస్తీ నిర్వహిస్తామని అన్నారు. కళాశాలలో గుడ్ టచ్ బ్యాడ్ చర్చ్ అవగాహన కలిగిస్తామన్నారు జిల్లాలో 112 టోల్ ఫ్రీ నెంబరు పరిధిలో పనిచేస్తాయన్నారు. సంఘటన జరిగిన ఎనిమిది నిమిషాలలో పట్టణాలలో 15 నిమిషాలలో గ్రామాలలో సంఘటన స్థలానికి చేరుకుంటా మన్నారు. ఇటీవల జిల్లాలో 80శాతం భూమి సమస్యలు ఉన్నాయని అన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పరి ష్కార దిశగా అడుగులు వేస్తామన్నారు. సైబర్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. జిల్లాలో 42 ప్రమాద రహదా రులను గుర్తించామన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్ అండ్ బి ఆర్టిఓల సహకారంతో అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవల ఆలయాలలో చోరీలకు పాల్పడిన వారిని జమ్మల మడుగులో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. జిల్లాలో చోరీల నివారణకు గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు డిఎస్పీ రాజేంద్రప్రసాద్, సిఐ శ్రీనివాసులు, కలసపాడు ఎస్ఐ ఏల్ తిమోతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్థాగతంపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

గతంలో నియమించిన పార్టీ కమిటీలే ప్రస్తుతం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అవే పదవులను చెప్పుకుంటూ కొంత మంది పబ్బం గడుపుకుంటుంటే.. మరికొంత మంది కష్టపడి పనిచేసినా సరైన గుర్తింపు లభించడం లేదనే నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో గత నెల 27,28,29 తేదీలలో కడపలో మహానాడు నిర్వహించారు. దీంతో అధినేత చంద్రబాబు పార్టీ నాయకత్వంలో భారీ మార్పులు చేయాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయి మొదలు రాష్ట్ర కమిటీ వంకు భారీ ప్రక్షాళన చేయాలని సంకల్పించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ సభ్యత్వం నమోదు పూర్తయింది. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత కమిటీలపై అధినేత, సీఎం చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఫోకస్ పెట్టారు. మహానాడులో పార్టీ జాతీయ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకునే అవకాశం ఉండటంతో ఆలోపే సంస్థాగత కమిటీలను నియమించాలని అధినేత చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నేతలను ఆదేశించారు. మొదట గతనెల 18నే డెడ్‌లైన్ విధించారు. దీంతో ఎమ్మెల్యేలు, పార్టీ నియోజక వర్గ ఇంఛార్జిలు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. వార్డు, గ్రామ, మండల, నియోజక వర్గ స్థాయి కమిటీలను నియమించేందుకు కసరత్తు మొదలు పెట్టారు. కానీ పూర్తి చేయలేకపోయారు. మహానాడు నేపథ్యంలో అధిష్టానం కూడా నేతలపై పెద్దగా ఒత్తిడి చేయలేదు. ఫలితంగా సంస్థాగత కమిటీల నియామకం పూర్తి కాలేదు. వాస్తవానికి సంస్థాగత ఎన్నికలు పూర్తయిన తరువాత జిల్లా కమిటీని పార్టీ అధిష్టానం ఆమోదించనుంది. పార్టీ కమిటీలతో పాటు విద్యార్థి, యువత, మహిళా, ట్రేడ్ యూనియన్, రైతు విభాగాలతో పాటు లాయర్స్, డాక్టర్సు విభాగాలు కూడా ఉన్నాయి. తాజా ఐటీ సోషల్ మీడియా విభాగం పుట్టుకొచ్చింది. వీటి బలోపేతం పైనే పార్టీ సంస్థాగతంగా ఆధారపడి ఉందనేది వాస్తవం. అయితే ఇటీవల కాలంలో అనుబంధ సంఘాలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయి. అనుబంధ సంఘాల అధ్యక్షులెవరో కూడా ఎవరికి తెలియటం లేదు. అనుబంధ సంఘాలకు అధ్యక్షులు ఉన్నట్లు కూడా ఉనికిలో లేరు. కష్టపడి పార్టీ కోసం పని చేసే క్యాడర్‌ను గుర్తించకపోవడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. ఎందుకంటే.. చాలా మంది ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతల బంధువులో, ముఖ్య అనుచరులకే అనుబంధ సంఘాల అధ్యక్ష పదవులు ఇప్పించి వారిని రాజకీయాల్లోకి తీసుకురావడం జరుగుతోంది. మిగిలిన కమిటీలన్ని పార్టీ సీనియర్ నేతలు సిఫార్సు చేసే పేర్లతో కమిటీని భర్తీ చేస్తుంటారు. వారి పేర్లు అధిష్టానానికి పంపి ఆమోదం పొందుతున్నారు. అధినేత చంద్రబాబు గతనెల 18లోపు కమిటీలను భర్తీ చేయాలని నేతలను ఆదేశించినా సంస్థాగత నిర్వహణ పూర్తికాలేదు. దీంతో మరోసారి ఈనెల చివరిలోపు పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనికి సంబంధించి నియోజక వర్గాలకు కొంత మంది నేతలను పరిశీలకులుగా నియమించారు. వీరి ఆధ్వర్యంలో నియోజక వర్గ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయడం, ముఖ్యమైన పార్టీ పదవులకు, అనుబంధ సంఘాలకు పేర్లు పంపడం వాటిని ఆమోదం పొందే ప్రక్రియ మొదలైంది. పరిశీలకులకు ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇంఛార్జీలు సమర్పించే జాబితాలనే అధిష్టానం ఆమోదం పొందే అవకాశం ఉంది. ఏదిఏమైనప్పటికీ ప్రస్తుతం జిల్లాలో నియోజక వర్గ స్థాయి సమావేశాల నిర్వహణలో ఎమ్మెల్యేలు బిజీగా ఉన్నారు. ఇప్పటికే పలు నియోజక వర్గాల సంస్థాగత ఎన్నికల క్రతువు పూర్తయింది. మిగిలిన నియోజక వర్గాల్లో రెండు రోజుల్లో పూర్తి కానుంది. ఆ తరువాత జిల్లా కమిటీలను అధిష్టానం ప్రకటించనుంది.

## కూటమి ప్రభుత్వంలో తనపై చేసిన ఆరోపణలపై రుజువుచేయాలి

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలపై నిగ్గు తేల్చలేదెందుకని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తాను ఉద్యోగాలు వేయించి డబ్బు తీసుకున్నట్లు ఆరోపించారని, తాను ఎమ్మెల్యే గా వున్న సమయంలో అంగన్వాడీ టీచర్, ఆయా, సబ్ స్టేషన్ లలో ఉద్యోగాలు వేయించగలనని, ఆ సమయంలో తాను అప్పుడు నా పార్టీ లో వుండి ఇప్పుడు నీ పార్టీ లో చేరిన వారిలో పలువురి కుమారులకు, వారు కోరిన వారికి, టౌన్ బ్యాంక్ లో గతంలో వరదరాజులరెడ్డి ఉద్యోగాలు వేయించిన వారినే కొనసాగించినట్లు వివరించారు. వారి దగ్గర తాను డబ్బు తీసుకోలేదని, తమ నాయకులు తీసికొనే అవకాశం వుంటే వారికి అవకాశం కల్పించానని తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తాను భూములు తన పేరుతో రాయించుకున్నానని ప్రజలతో చెప్పించాలని కోరారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల గోల్ మాల్ నిరూపించలేదే అని ప్రశ్నించారు. అసాంఘిక కార్యకలాపాలు తన మనుషులు చేశారని, తాను అండగా వున్నానని ఆరోపించారని, అది నిరూపించకపోగా, గత ఎన్నికల్లో వరదరాజులరెడ్డి తాను ఎమ్మెల్యే గా గెలిస్తే నిర్మూలిస్తానని తెలిపి నేడు మాట మార్చిన విధానం గమనించాలన్నారు. తాను నాయకుడిని కాక మునుపే ప్రొద్దుటూరు లో అసాంఘిక కార్యకలాపాలు పురుడు పోసుకున్నాయని, ఆ సమయంలో నాయకులు ఎవరో గుర్తు చేసుకోవాలన్నారు. తాను జూదం ద్వారా లబ్ది పొందానని చెప్పడం ఆక్షేపణీయం, మరోసారి ఈ విమర్శ చేస్తే ఉపేక్షించనన్నారు. నాది హస్త లాభం అన్న ఎమ్మెల్యే వరద గతంలో ఆయన నాయకులకు, కార్యకర్తలకు కనీసం ఎన్నికల సమయంలోనైనా డబ్బు ఇచ్చారేమో తెలపాలన్నారు. దాడి చేసిన వ్యక్తులతో, ఆరోపణలు చేసిన వ్యక్తి కుమారునితో




ఎన్నికలలో లబ్ది పొందడం వరదరాజులరెడ్డి కే చెల్లిందన్నారు. చౌటపల్లె భూమి విషయంలో ఎమ్మెల్యే స్వయంగా హైకోర్టు లో ఫిల్ వేసిన విషయం, లోకాయుక్త కు వెళ్లిన విషయం అక్కడ చుక్కెదురైన విషయం మరిచారా అని ప్రశ్నించారు. ఆ భూమిని కాపాడి తాము నష్టపోయామని తెలిపారు. మైలవరం కాలువ భూమి తాను ఆక్రమించానన్నారు, ఆ భూమి మొత్తానికి సర్వే చేయించి నిగ్గు తేల్చాలన్నారు. తమకు అప్పులు వున్నాయని, అంతకు మించి ఆస్తులు కూడా వున్నాయని, ఆస్తులు విక్రయించి చెల్లిస్తే ఆస్తులు మిగులుతాయని తెలిపారు. తన తండ్రి కి తండ్రి, తల్లికి తండ్రి ఇద్దరు ధనవంతులే అని తెలిపారు. 6 సార్లు ఎమ్మెల్యే గా గెలవడానికి మంచి చెడులతో సంబంధం లేదన్నారు. తన అన్న నాకు ఎప్పటికి మార్గ నిర్దేశకుడే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, మన్నె సత్యం, నూకా నాగేంద్ర, అనిల్, మండల వైసీపీ అధ్యక్షుడు మార్తల ఓబుళారెడ్డి, నాయకులు రామ్మోహన్ రెడ్డి, గోటూరు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గండి ఆలయ పునః నిర్మాణ పనులపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు గండి ఆలయ అభివృద్ధికి రూ. 28 కోట్లు నిధులు మంజూరు చేశారని, అందులో దాదాపు 95 శాతం మేర పనులు పూర్తి చేశారన్నారు. అయితే మిగిలిన 5 శాతం పెండింగ్ పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేయలేక పోతుందన్నారు. పెండింగ్ పనుల కోసం రూ. 5 నుంచి 10 కోట్లు అవసరమని, ఆలయ పునః నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే ఆంజనేయ స్వామి, భక్తులు క్షమించరన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి ఆలయ పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసిలు రవికుమార్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, వేంపల్లె మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, ఆలయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, చక్రాయపేట ఎంపిపి మాధవి బాలకృష్ణ, నాయకులు బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, రోహన్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఇంటిల్లిపాదికీ యోగానందం

### కడప నగర పాలక సంస్థ కమీషనర్ మనోజ్ రెడ్డి
### కడప స్టేట్ గెస్ట్ హౌస్ ఎదుట మీడియా మిత్రులతో "ఫ్యామిలీ యోగా" కార్యక్రమం




**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** మన దినచర్యలో యోగా ఒక భాగంగా మారితే.. ఇంటిల్లిపాదికీ యోగానందం, ఆరోగ్య భాగ్యం సొంతం అవుతుందని కడప నగర పాలక సంస్థ కమీషనర్ మనోజ్ రెడ్డి పేర్కొన్నారు. యోగాంధ్ర మనోత్సవాల్లో భాగంగా... గురువారం ఉదయం కడప స్టేట్ గెస్ట్ హౌస్ ఎదుట మీడియా మిత్రులతో కడప నగరపాలక సంస్థ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫ్యామిలీ యోగా" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప నగరంలో ప్రత్యేకించి మీడియా మిత్రుల "ఫ్యామిలీ యోగా" కాన్సెప్ట్‌తో నిర్వహించిన కార్యక్రమం మీడియా మిత్రుల్లో నూతనోత్సాహం నింపిందన్నారు. కార్యక్రమానికి ఒక్కో కుటుంబానికి చెందిన పిల్లలు, తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ మొదలైన మూడు కెటగిరీలకు చెందిన వారు హాజరై యోగాసనాలు వేయడం.. గర్వించదగ్గ విషయమన్నారు. అలాగే వారికి యోగాపై అవగాహన, యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. అవగాహన కల్పించడం జరిగిందన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న యోగా కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతకుముందు యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో.. ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ డీఐ పిఆర్వో పద్మజ, కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, జిల్లాకు చెందిన అన్ని మీడియా మిత్రుల కుటుంబాలు సభ్యులు, పలువురు ఉద్యోగులు, ఎన్జీవో ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## .ఎస్పీ అశోక్ కుమార్ ను కలిసిన పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్‌ని గురువారం సందర్శించిన సందర్భంగా పట్టణ మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాలతో సత్కరించారు. మహానాడు కార్యక్రమాన్ని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగిందని గుర్తు చేశారు. మైదుకూరు డిఎస్పీ రాజేంద్రప్రసాద్, పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి వచ్చిన తర్వాత పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో ప్రశాంతంగా ఉందని, ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసులుగా విధి నిర్వహణ చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### పురపాలక కమిషనర్ రాముడు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో మే 21 యోగా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించబోవు యోగా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ప్రజల్లో యోగాభ్యాసం పట్ల అవగాహనను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా మే 21న రోడ్డులోని వైయస్సార్ హాకీ క్రీడా ప్రాంగణమునందు నిర్వహించు కార్యక్రమాలకి పులివెందుల పట్టణ పుర ప్రముఖులు, సచివాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు, మీడియా మిత్రులు హాజరై కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో యోగాంధ్ర-2025 ఉత్సవాలు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందులలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో యోగాంధ్ర-2025 ఉత్సవాల సందర్భంగా గురువారం నాడు ఉదయం యోగాతో ఆరోగ్యం కార్యక్రమం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి విశ్రాంత అధ్యాపకులు ఆర్.రామకృష్ణారెడ్డి ఆసనాల యొక్క ప్రయోజనాలను వివరిస్తూ, వివిధ రకాల యోగాసనాలను విద్యార్థులతో వేయించారు.తదుపరి ప్రిన్సిపల్ మాట్లాడుతూ మానసిక వికాసానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని, రోజూ ఉదయం మనం ఇంటి పరిసరాల్లోనే ఈ ఆసనాలను చేయడం వలన మన శరీరదారుఢ్యాన్ని పెంచుకోవచ్చని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా.సి.బాలనారాయణ మాట్లాడుతూ యోగాసనాలతో పాటు ప్రతిరోజు మనం 15 నుండి 20 నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా చదువు పట్ల ఏకాగ్రత కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల అక్రమ ఫీజులను అరికట్టాలి

### ఆప్ నాయకులు రహంతుల్లా, దాదాపీర్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న అక్రమ ఫీజులను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, సహాయ కన్వీనర్ దాదాపీర్‌లు డిమాండ్ చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం కింద ఎల్ కేజీ నుంచి 10వ తరగతి వరకు పంచాయతీ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలకు ఒక నిబద్ధత ఫీజు ఉండాలన్నారు. ఇటీవల తల్లికి వందనం కింద తల్లుల ఖాతాల్లో డబ్బులు పడ్డాయని, ఇదే అదునుగా ఎల్ కేజీ ఫీజు రూ. 12 వేల నుంచి 40 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విధ్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్న అధిక, అక్రమ ఫీజులను సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో చట్టం, ఇతర నేరాలపై అవగాహన కార్యక్రమం



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నాడు పెండ్లిమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ చల్లని దొర విద్యార్థులతో ఫోక్సో చట్టం, మంచి స్పర్శ, చెడు స్పర్శ ,బాల్యవివాహాలు, మహిళలపై నేరాలు, మాదకద్రవ్యాలు, హెల్ప్ లైన్ నెంబర్లు, ట్రాఫిక్ అవగాహన మొదలైన వాటిపై వారికి అవగాహన కల్పించారు.

## సోషల్ మీడియా ద్వారా పరిచయం అయ్యే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

### అర్బన్ ఇన్స్పెక్టర్ కె.రమణారెడ్డి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** సోషల్ మీడియా ద్వారా పరిచయం అయ్యే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వారిని నమ్మి మోసపోకూడదని మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె.రమణారెడ్డి తెలిపారు.గురువారం మేధా జూనియర్ కళాశాల నందు విద్యార్థినులకు సోషల్ మీడియా మరియు టెక్నాలజీను ఎంత వరకు ఉపయోగించుకోవాలో అంత వరకే ఉపయోగించాలని సూచించారు, సోషల్ మీడియా ద్వారా పరిచయం అయ్యే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వారిని నమ్మి మోసపొకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో లింగాల మండలంలో చిన్నకూడలాలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. లింగాల మండలాద్యక్షులు ఎం.శంకరరెడ్డి,యువనాయకుడు ఎం.కళ్యాణ్‌రెడ్డి మాట్లాడుతు రాహుల్ గాంధీ మంచి విజన్ ఉన్న నాయకుడు,యువతకు ఆదర్శం,నిరంతరం దేశప్రజాసామ్యాలపై పోరాడుతూనే ఉంటాడు,కాంగ్రెస్ పార్టీకి ఆశకిరణం, ధృవతార అని,రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి నీ చేసెంత వరకు వై యస్ షర్మిల రెడ్డి నేత్రత్వం లో,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధృవకుమార్‌రెడ్డి, మాజీ రాజ్యసభ ఎంపీ తులసిరెడ్డి,కడప జిల్లా అద్యక్షురాలు విజయజ్యోతి అద్వర్యంలో అహర్నిశలు కష్టపడి పని చేస్తామని ఆయన అన్నారు.

## కార్పొరేషన్ సర్వసభ్య సమావేశానికి పటిష్ఠ బందోబస్తు

### కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు వెల్లడి

**కడప క్రైమ్ - మేజర్ న్యూస్:** నేడు జరగనున్న కడప మునిసిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశానికి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు తెలిపారు. ఇద్దరు డి.ఎస్పీ లు, 12 మంది సి.ఐలు, 20 మంది ఎస్.ఐ లు, 53 మంది ఏ.ఎస్.ఐ/హెచ్.సి లు,, 110 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, 4 స్పెషల్ పార్టీలు బందోబస్తు విధుల్లో ఉంటారని కడప డి.ఎస్.పి వివరించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్ కెమెరా, 'నేత్రా', 'వజ్ర' వాహనం ద్వారా నిఘా ఉంచడంతో జరుగుతుందని డి.ఎస్.పి తెలిపారు. ఎవరూ కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి హెచ్చరించారు.

## ప్రజా సమస్యలు ప్రజా దర్బార్‌లో పరిష్కారం

**టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి**



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలు ప్రజా దర్బార్లో పరిష్కరించుకోవాలని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లో ఆయన నివాసంలో గురువారం శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించబడింది. పలు సమస్యల బాధితులు వారికి వినతుల ద్వారా సమస్యలు తెలియపరికి, పరిష్కరించాల్సిందిగా కోరారు. అధిక సంఖ్యలో సమస్యల బాధితులు సమస్యల పరిష్కారానికి తరలిరావడంతో జరిగింది. సమస్యల దారుల నుండి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు వినతులు అందించి, ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజల ఆంక్షల మేరకు పని చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే జన్మదినం - హాస్పిటల్లో అన్నదానం

**జంపాల నరసింహారెడ్డి**



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న యువకుడు కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి జన్మదినం సందర్భంగా కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అన్నదానం పండ్లు పంపిణీ చేసిన హాస్పిటల్ మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకుడు మన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అని ఆయన జన్మదినం సందర్భంగా హాస్పిటల్ కు వచ్చిన వారికి స్థానికంగా ఉండే వారికి అన్నదానం మేడం చాలా ఆనందంగా భావిస్తున్నామన్నారు, ఆ దేవుని ఆశీస్సులు మన ఎమ్మెల్యే పై ఎప్పుడు ఉండాలని ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దేవుని కోరుకుంటున్నాను అన్నారు, ఈ కార్యక్రమంలో కమలాపురం మండల కన్వీనర్ కిషోర్ కుమార్ రెడ్డి, 13వ వార్డ్ నాయకులు ఖదిరయ్య పుత్తా అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాల్లోఫ్యాక్షను రూపుమాపాలి

**రూరల్ సీఐ బాల మద్దిలేటి**

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** ముఠా కక్షలు ఫ్యాక్షన్ గొడవల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని గ్రామాల్లో ప్రశాంత జీవనం సాగించేందుకు ప్రజల సహకారం అవసరమని ప్రొద్దుటూరు రూరల్ సీఐ బాల మద్దిలేటి పేర్కొన్నారు గురువారం రాత్రి ఫ్యాక్షన్ గ్రామాల్లో డి కేటగిరి లో ఉన్న పగిడాల గ్రామం దేవాలయం వద్ద జిల్లా ఎస్పీ ఈ.జి.అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసు కళా జాగృతి బృందం వారిచే మేలుకొలుపు కళాజాతను నిర్వహించారు ఈ కార్యక్రమాంలో పాల్గొన్న ప్రొద్దుటూరు రూరల్ సిఐ బాల మద్దిలేటి గ్రామ ప్రజలను ఉద్దేశించిమాట్లాడుతూ ఆధునిక యుగంలో ఫ్యాక్షన్ గొడవలు పక్కనపెట్టి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు చిన్నచిన్న సమస్యలు మనస్పర్థలుపెద్ద తగాదాలకు దారి తీస్తాయన్నారు ఫ్యాక్షన్ జోన్ సిఐ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు ఫ్యాక్షన్ గొడవల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన పెంపొందించేందుకే జిల్లా ఎస్పీ ఆదేశానుసారం పోలీస్ కళాజాత బృందం మేలుకొలుపు కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు యువత ఈ గొడవలజోలికి వెళ్లకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు ఇందులో కడప పోలీసు కళాజాత బృందం ముఠా కక్షలు ఫ్యాషన్ వల్ల జరిగే నష్టాలు సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలు తదితర వాటిపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళా ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాజుపాళెం ఏఎస్ఐ సిద్దయ్య పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యోగ ప్రాముఖ్యత తెలిపేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చెయ్యి చెయ్యి కలుపుదాం

**నేషనల్ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..**
**ప్రతిరోజు యోగ ఆసనాలు ఆచరిస్తే వారి మానవుని జీవనశైలే మారుతుంది అన్నారు..**
**బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్..**

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా యోగ ప్రాముఖ్యతను తెలిపేందుకు ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతగా చెయ్యి చెయ్యి కలిపి యోగ ఆసనాలు వేయడం వల్ల కలుగు లాభాలను తెలుసు కోవచ్చునని బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ తెలిపారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయము నందు గురువారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించి ఈనెల 21వ తేదీనప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా స్థానిక ఎస్‌బివిఆర్ విద్య సంస్థల ప్రాంగణం నందువేలాది మందితో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ తెలిపారు.నేషనల్ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మే నెల 21వ తేదీ నుంచి జూన్ 21వ తేదీ వరకు రెవిన్యూ డివిజనల్ పరిధిలో ని గ్రామంలో ప్రభుత్వ అధికారులు సిబ్బంది అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి సచివాలయాలలో నెల రోజులపాటు యోగ శిక్షణా కార్యక్రమాలు ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వైజాగ్ పట్టణంలో నిర్వహించబోతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్రమంత్రి అమిత్ షా, గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో నేషనల్ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఐదు లక్షల మంది ప్రజలచే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాను ప్రకారం బద్వేల్ డివిజన్ పరిధిలోని బద్వేల్ పట్టణంలో వేలాది మందితో యోగాక శిక్షణ కార్యక్రమాన్ని ఉదయం 6 నుంచి ప్రారంభం ఈ కార్యక్రమంలో వయసుకు తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పాల్గొని జిల్లా స్థాయిలోనే బద్వేల్ నిర్వహించబోయే యోగా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా బాధ్యత తీసుకొని జయప్రదం చేయాలని ఆయన ప్రస్తుత జీవన శైలిలో ప్రతిరోజు యోగాసనాలు ఆచరిస్తే మానవుని జీవనశైలే మారుతుందని మనసు ప్రశాంతంగా ఉల్లాసంగా ఉంటుందని ఆయన తెలియజేశారు. రానున్న రోజులలో ప్రతి పాఠశాలల నుండి విద్యార్థులకు యోగ ఆసనాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజు కొద్ది సమయాన్ని కేటాయించి విద్యార్థులతో యోగా ఆసనాలు ఆచరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. యోగా శిక్షణా కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చే వారికి ఎలాంటి సమస్యలు తావితకుండా అన్ని ఏర్పాట్లు చేశామని వయోవృద్ధులు కూడా పాల్గొన్నారు ప్రభుత్వ వైద్య అధికారుల సారధ్యంలో ఔషధాలుఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు పట్టణ పరిధిలోని ప్రభుత్వ అధికారులు సిబ్బంది అదేవిధంగా మున్సిపాలిటీ కమిషనర్ వారి సిబ్బంది ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పి ఈ టి ఉపాధ్యాయులు ఎన్సిసి విద్యార్థులు అదేవిధంగా స్వచ్ఛందంగా వాలంటీర్స్ వారి అందరి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తామన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం లో తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరు పాల్గొనిజయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్ రాజు వర్మ గోపవరం మండల రెవెన్యూ అధికారి త్రిభువన్ రెడ్డి రెవెన్యూ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు..



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన రితేష్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి గురువారం తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా నియోజకవర్గంలోని 32 మంది లబ్ధిదారులకు 26,85, 882/-రూ" చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం రితేష్ రెడ్డి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు( సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా ఆపన్న హస్తం అందిస్తున్నారని, అనారోగ్య సమస్య లతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఈ ఫండ్ రూపంలో సాయం అందిస్తున్నారు అని తెలిపారు. కావున ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. లబ్ధిదారులు తమకు అందించిన సహాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రితేష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.

## మున్సిపల్ ఏఈగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఏఈ. నిరంజన్ రెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు మున్సిపల్ ఏఈగా నిరం జన్ రెడ్డి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. గత ప్రభుత్వంలో మున్సిపల్ చైర్మన్ నిరంజన్ రెడ్డి బదిలీనే కౌన్సిల్ తీర్మానం పెట్టి ఏఈని బదిలీ చేశారు. మరల కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అదే స్థానానికి మునిసిపల్ ఇంజనీర్ నిరంజన్ రెడ్డి వచ్చారు.

## ఘనంగా శ్రీ శ్రీ అవధూత దిగంబర వీరయ్య స్వామి 48వ ఆరాధన మహోత్సవం



**చాపాడు మేజర్‌న్యూస్ :** శ్రీ శ్రీ శ్రీ అవదూత దిగంబర వీరయ్య స్వామి వారి 48వ ఆరాధన మహోత్సవ కార్యక్రమం గురువారం చాపాడు మండల పరిధిలోని భద్రిపల్లె గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు బండలాగుడు పోటీలు, సాంస్కృతి కార్యక్రమాలైనటువంటి కోలాటం,చెక్క భజనలు, తాళల భజనలు నిర్వహించారు. అక్కడకు వచ్చేసినటువంటి వేలాది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు శ్రీ శ్రీ అవధూత దిగంబర వీరయ్య స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించారు. వృషభరాజములచే బండలాగుడు పోటీలు నిర్వహించి వారికి కార్యనిర్వాకులు బహుమతులు అందజేశారు.బండలాగుడు పోటీలల్లో న్యూ కేటగిరి విభాగంలో విజేతలలుగా వజ్రాల తేజస్వి రెడ్డి, సంతమాగులూరు బాపట్ల జిల్లా ఎస్ఎస్‌వి టేడర్స్ షేక్ మైమున్న, మల్యాల గ్రామం, డోన్ మండలం, నంద్యాల జిల్లా, మహానంది ,తుఫాన్ ఎద్దులు 4309.4అడుగులు లాగి మొదటి బ్రహుమతి సాధించాయి, జివల్ఆర్ బేల్స్ గరికపాటి లక్ష్మయ్య చౌదరి, పెద్దగొట్టిపాడు గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా,భగవంత్, కేసరి ఎద్దులు 4250 అడుగులు దూరం లాగి రెండవ బహుమతి సాధించాయి. కాజీపేట మండలం, రౌత్ ఖాన్ పల్లె గ్రామానికి చెందిన ఇరగంబెర్ రెడ్డి లక్ష్మిరెడ్డి, వివిఆర్ఆర్ బుల్స్ తాడిగట్ల గ్రామం, సికె దీన్నె మండలం, కడప జిల్లా, ఎద్దులు 4237.6 అడుగుల దూరం లాగి మూడో బహుమతి సాధించాయి. నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, బాలయ్యగారి పల్లి గ్రామం, పెండ్లి మరి మండలం, కడప జిల్లా, ఎద్దులు 3859.4 అడుగుల దూరం లాగి నాలుగో బహుమతి సాధించాయి. పివిఎస్ఆర్ బుల్స్ పావులూరి వీరస్వామి చౌదరి, బల్లికురువ గ్రామం,బాపట్ల జిల్లా, ఎద్దులు 3658.1 అడుగుల దూరం లాగి 5వ బహుమతి సాధించాయి.తలారి పెద్ద శరవయ్య వణికిందిన్నె గ్రామం, సిరివెళ్ల మండలం, నంద్యాల జిల్లా ఎద్దులు 3528.6 అడవులు లాగి ఆరో బహుమతి సాధించాయి. ఈ సందర్భంగా మొదటి బహుమతి భద్రిపల్లె గ్రామం టీడీపీ నాయకులు గుత్తి నారాయణ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో విరభద్రస్వామి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పెరుగు వీరనారాయణ యాదవ్, చాగం రెడ్డి ఓబుల్ రెడ్డి,మాజీ సర్పంచ్ అబ్బిరెడ్డి మరియు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు



# సాయినాధునికి ప్రత్యేక పూజలు

## అన్నదాన కార్యక్రమం

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధి గాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్దసంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామి వారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడం అవసరం

## ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి

## రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



**వేంపల్లె మేజర్ న్యూస్:** రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చారిత్రక అవసరమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. గురువారం రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజాస్వామ్యానికి, నియంతృత్వానికీ మధ్య సైద్ధాంతిక పోరాటం జరుగుతోందన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, గాంధేయ వాదానికి ప్రతీక అన్నారు. మోడీ పాలనలో దేశం అప్పుల భారత్ అయిందని, గడిచిన 11 ఏళ్లలో 140లక్షల కోట్లు అదనపు అప్పు చేసిందని మండిపడ్డారు. అచ్చే దీన్ బదులు చచ్చే దీన్, సబ్ కా వికాస్ బదులు సబ్ కా వినాస్, వికసిత్ బదులు విధ్వంస్ భారత్‌గా తయారైందన్నారు. ఏపి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని, విభజన చట్టంలోని హామీలు, అంశాలను తుంగలోకి తొక్కిందన్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ ప్రధాని కావడం చారిత్రక అవసరమని తులసిరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త దృవకుమార్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా డాక్టర్ల విభాగం కార్యదర్శిగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్ల పట్టణానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి జిల్లా డాక్టర్ల విభాగం కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా, పోరుమామిళ్లలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాల శాలువాతో సత్కరించారు. తనపై నమ్మకంతో పదవి అప్పజెప్పినందుకు ఎమ్మెల్సీకి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సీఎంభాష, రాజశేఖర్, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షుడు రాజీవ్‌భాష, జిల్లా మేధావుల ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాజులపల్లి రామచంద్రారెడ్డి, పార్టీ నాయకులు సుబ్రమణ్యం, కట్టమూరి శిరీష్, డాక్టర్ జనార్దన్ రెడ్డి, నారాయణరెడ్డి, చాపాటి సాయి నారాయణ రెడ్డి పాల్గొన్నారు



# యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయండి :

## ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు

**చెన్నూరు మేజర్ న్యూస్:** అంతర్జా తీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. యోగ దినోత్సవం సందర్బంగా మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యోగ నిర్వహించడం జరుగుతుందని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు యోగపై అవగాహన కల్పించాలన్నారు. రేపు జరిగే యోగా కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొనేలా చేసేందుకు ఆయా గ్రామ పంచాయతీల ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు. మండలంలోని ఒక్కో గ్రామ సచివాలయ పరిధిలో 9 ప్రాంతాల్లో, మండల వ్యాప్తంగా దాదాపు 81 ప్రాంతాల్లో యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుందన్నారు. ప్రతి యోగ కేంద్రంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ అయన కోరారు.

# సీఎం సహాయ నిధి ప్రజలకు ఒక వరం

## ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి



**పులివెందుల మేజర్ న్యూస్** పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా గురువారం తన నివాసం వద్ద మరియు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి 43 మంది లబ్ధిదారులకు 55 లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఉమాదేవి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కనివిని ఎరుగని రీతిలో తన వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంట వేంటనే సీఎం సహాయనిధికి పంపిస్తూ. లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన డబ్బులు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో టిడిపి నాయకులు మైసూరా రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు

# జూనియర్ కళాశాలకు భూమి పూజ

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండలం కస్తూర్బా గాంధీ బాలికా జూనియర్ కళాశాలకు భూమి పూజ నిర్వహించిన మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి. గురువారం దువ్వూరులోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో బాలికల జూనియర్ కళాశాల భవనం మంజూరు కాగా గురువారం పనులకు సంబంధించి కాంక్రీట్ పనులను టెంకాయ కొట్టి ప్రారంభించిన దువ్వూరు మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి. కార్యక్రమం లో టిడిపి నాయకులు శెట్టి నాగరాజు యాదవ్,



బోరెడ్డివెంకటరెడ్డి, శేఖర్‌యాదవ్ పాల్గొన్నారు

# యోగ ఆసనాలపై అవగాహన



**సింహాద్రిపురం మేజర్** సింహాద్రిపురం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ఆవరణలో గురువారం సాయంత్రం మూడు గంటల 15 నిమిషాల నుంచి నాలుగు గంటల 30 నిమిషాల వరకు యోగ ప్రోటో కాల్ ప్రకారం యోగ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. తడాసన్, వక్రసం, ధర్మవరం నుంచి యోగా ట్రైనస్ నరసింహులు, 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమం జరిగింది, కార్యక్రమంలో హెచ్ఎం సతీష్ కన్నా, సైన్స్ టీచర్ సూర్యచంద్ర రెడ్డి, మీసేవ లక్ష్మీ నారాయణ రెడ్డి రాయలసీమ భాగవత భక్త సమాజం మీడియా ఇంచార్జ్ యాగంటి బాల కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం యోగ మాస్టర్ నరసింహులు, ఆంజనేయులు, గణేష్ చంద్ర, శ్రీరాములు పాఠశాల విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# వైవియు దూరవిద్య పీజీ ఫలితాలు విడుదల

**పెండ్లి మర్రి మేజర్ న్యూస్** యోగివేమన విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ (సీడీవోఈ) పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల ఫస్ట్ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను డైరక్టర్ ప్రొఫెసర్ కె.కృష్ణారెడ్డి ఉప సంచాలకులు డాక్టర్ ఎం శ్రీధర్ బాబుతో కలిసి విడుదల చేశారు. గురువారం విశ్వవిద్యాలయంలోని తన ఛాంబర్‌లో ఫలితాలు విడుదల సందర్భంగా డైరెక్టర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి మాట్లాడుతూ పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈ ఏడాది మార్చి 8 నుండి 13 వరకు నిర్వహించా మన్నారు. వాటికి సంబంధించిన ఫలితాల ను వెల్లడించారు. మొత్తం 8 విభాగాలలో ఎకనామిక్స్ (88.8 శాతం),ఇంగ్లీష్ (96.6శాతం), హిస్టరీ (66.6 శాతం), మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం (100 శాతం) పొలిటికల్ సైన్స్ (100 శాతం), సైకాలజీ (100 శాతం), స్పెషల్ తెలుగు (86.3 శాతం) కామర్స్ (90.9 శాతం) ఫలితాలు వచ్చాయన్నారు. మొత్తం 144 మంది పరీక్షలు రాయగా అందులో 136 మంది ఉత్తీర్ణత సాధించారని



ఇందులో 104 మంది ఫస్ట్ క్లాస్, 32 మంది సెకండ్ క్లాస్‌లో నిలిచారన్నారు. ఎనిమిది మంది మాత్రమే ఫెయిల్ అయ్యారని వివరించారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో దూర విద్యా కేంద్రం సిబ్బంది టి. చంద్రశేఖర్ రెడ్డి, కె. రాజశేఖర్, ఎస్. జబీబుల్లా, కె. కనక రత్నమ్మ పాల్గొన్నారు.

# ఇష్టంగా చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి : శ్రీనివాసరెడ్డి

## ఇంటర్లో 982 మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు అందజేత



**కడప రూరల్ మేజర్ న్యూస్:** విద్యార్థిని, విద్యార్థులు ఇష్టంగా చదివి అను కున్న లక్ష్యాన్ని చేరుకోవాలని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారక నగర్ లోని ఆయన నివాసంలో గురువారం ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ లో 982 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన స్మిత శ్రీ కి రూ, 10,000 నగదు బహుమతిని అందిం చి, విద్యార్థిని ఆయన అభినందించి, చదువు లో ఇంకా మెరుగైన ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# కొనసాగుతున్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మహా గురుకులం పాఠశాల పనులు

## పనులను పరిశీలించిన ఆర్డీవో



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** గత వారం క్రితం జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మండల పరిధిలోని తొట్లపల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ మహా గురు కులం పాఠశాలను సందర్శించిన విషయం తెలిసిందే.ఈ విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులను అక్కడ చేర్చేందుకు నూతనం గా నిర్మించిన పాఠశాలలో ఇంకా కొన్ని పనులు పెండింగ్లో ఉన్నందున, ఈ పనుల న్నీ 15రోజుల లోపల పూర్తి చేసి మౌలిక వస తులు ఏర్పాటు చేయవలెననీ సంబంధిత అధి కారులకు కలెక్టర్ ఆదేశించడం జరిగింది. గురువారం పంచాయతీ రాజ్ ఉన్నతా ధికా రులు, బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ సిబ్బం ది గురుకులానికిపోవు నూతన రోడ్డు ఏర్పా టుకి అంచనాలు సిద్ధం చేసేందుకు పాఠశాల ను మరొక్కసారి అధికారులు. బద్వే ల్ ఆర్డిఓ చంద్రమోహన్తో పాటు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఎలక్ట్రికల్ డిఈ, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజ నీర్ మధు, డిప్యూటీ తహశీల్దార్ జాన్సన్ టీడీపీ నాయకులు సుధాకర్ సందర్శించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

## పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి



**పులివెందుల మేజర్ న్యూస్** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్య క్రమం నిర్వహించడం జరుగుతుందని పులి వెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొ న్నారు. గురువారం పులివెందుల తెలుగుదే శం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్భార్ కార్యక్రమంలో పాల్గొన్న బీటెక్ రవి పలు సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షలు నెర వేరుతున్నాయి. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ లు ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం నెరవేరు స్తుండడం హర్షిం చదగ్గ విషయం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నియోజక వర్గంలో ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ప్రజా, సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కారం చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజా దర్బార్లో ప్రజలు ఇచ్చిన అర్జీలు పరిశీ లించి వాటిని పరిష్కారం చేసి అర్జీదారులకు తెల పాలని అధికారులను ఆదేశించారు. టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# క్రమశిక్షణ గల విద్యతోనే బంగారు భవిష్యత్తు : ఎస్ఐ తిమోతి



కలసపాడు :మేజర్ న్యూస్: నేటి సమాజంలో బాలికలు బాలుర తో సమానంగా విద్యతోపాటు క్రీడలలో కూడా పోటీగా రాణించాలని కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ తిమోతి విద్యార్థులకు తెలిపారు. గురువారం కలసపాడు మండలంలోని కలసపాడు గర్ల్స్ హైస్కూల్ నందు బాలికల పాఠశాల ఆవరణలో పరిసరాలను పరిశీ లించారు, యస్ ఐ తిమోతి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో నిలవాలని ఉపాధ్యాయులు బోధించే విధానంలో మీకు అర్థం కాని విషయాన్ని వెంటనే అడిగి తెలుసుకోవాల్సిన అవస రం విద్యార్థులపైనే ఉందని విద్య బుద్దుల తోనే మానవ జన్మ సార్ధకత చేకూరుతుందన్నారు. తెలియజేసిన ప్రతి విషయాన్ని జ్ఞాపకం చేసుకుం టూ విద్యలో పోటీపడి నేటి సమాజంలో పురుషుల కంటే బాలికలు అన్ని రంగాల్లో ముందున్నారనే అభిప్రాయాన్నినేటిసమాజంలో నమ్మకం, కలిగించాలని ఎస్సై తిమోతి తెలిపారు. పాఠశాలలో ఉన్న విద్యార్థినిలకు 112, ఈవ్ టీజింగ్, సమాజంలో మహిళలపై జరిగే నేరాలను, సైబర్ క్రైమ్స్, జాబ్స్ ఫ్రాడ్, సోషల్ మీడియాలో ఏ రకంగా ఆడపిల్లలను మహిళలను ట్రాప్ చేస్తారో వివరించి వాటి ద్వారా మోసపోవద్దు అని వారికి పోలీసులు తరఫున పూర్తి సహాయ సహకా రాలు అందిస్తామని ఎస్సై తిమోతి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పోలీసు సిబ్బంది సెట్టం శ్రీను బాలికలు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో బాలికలే ముందంజ

## ఎర్రగుంట్ల ఎస్ఐ నాగమురళి



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** నేటి సమాజంలో బాలికలు బాలురతో సమానంగా విద్యతోపాటు క్రీడలలో కూడా పోటీగా రాణిస్తూ అన్ని రంగాలలో బాలికలు ముందంజలో ఉన్నారని యర్ర గుంట్ల ఎస్ఐ నాగమురళి విద్యార్థులకు తెలిపారు. గురువారం ఎర్రగుంట్ల పట్టణంలో రాణి వనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ప్రథమ స్థానంలోనిలవాలని ఉపాధ్యాయులు బోధించే విధానంలో మీకు అర్థం కాని విషయాన్ని వెంటనే అడిగి తెలుసుకోవాల్సిన అవ సరం విద్యార్థుల పైనే ఉందని విద్య బుద్దుల తోనే మానవ జన్మ సార్థకత చేకూరు తుందన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థినిలకు డయల్ యువర్ 112, ఈవ్ టీజింగ్, సమాజంలో మహిళలపై జరిగే నేరాలను, సైబర్ క్రైమ్స్, జాబ్స్ ఫ్రాడ్, సోషల్ మీడియాలో ఏ రకంగా ఆడ పిల్లలను మహిళ లను ట్రాప్ చేస్తారో వివరించి వాటి ద్వారా మోసపోవద్దు అని... వారికి పోలీసులు తరఫున పూర్తి సహాయ సహ కారాలు అందిస్తామని ఎస్సై నాగ మురళి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పోలీసు సిబ్బంది బాలికలు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వద్దు ...ప్రజా సేవే లక్ష్యంగా పని చేయండి

## తహసిల్దార్ నజీర్ అహ్మద్



**పులివెందుల మేజర్ న్యూస్** ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ప్రజా సేవే లక్ష్యంగా పనిచేయాలని పులివెందుల తహసిల్దార్ నజీర్ అహ్మద్ పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా గురువారం రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బందితో సమావేశ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ కార్యాలయంలో ప్రతి ఉద్యోగి ప్రజలతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి మార్గం చూపే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డుల సంబంధించి ఆయా సచివాలయ పరిధిలో సంబంధిత అధికారులు త్వరితగతిన విచారణ తొరగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా ప్రజలు ఇన్కమ్ క్యాష్ టు తదితర ప్రభుత్వ అర్జీలను నిర్ణీత కాలంలో పూర్తిచేసి ప్రజలకు అందించే విధంగా విధులు నిర్వహించాలని, విధులను సక్రమంగా నిర్వహించని వారిపై ఉపేక్షించేది లేదు అని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాసేవగా పనిచేసే ప్రజలతో మంచి పేరు సంపాదించుకోవాలని తగు సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆయా సచివాలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు

# తల్లికి వందనం - విద్యార్థుల కుటుంబాల్లో ఆనందం

## టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి



**అట్లూరు, మేజర్ న్యూస్:** ఏపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా చదువు కునే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అండగా ఉండేందుకు తల్లికి వందనం పథ కాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థుల కుటుంబాలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నా యని అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి పేర్కొ న్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లుల ఖాతాలకు నగదును ప్రభుత్వం జమ చేసిందనీ కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదివితే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయడం చారిత్రాత్మకమని అన్నారు దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం అమలు చేయనటు వంటి విధంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు గత వైసిపి ప్రభుత్వంలో అమ్మ ఒడి పేరిట కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే నగదును ఇవ్వడం జరిగిందని ప్రజలు గుర్తించాలని కోరారు విద్యార్థుల చదువు వారి తల్లిదండ్రులకు భారం కాకూడదని డబ్బు లేక ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం హర్షనీయమన్నారు తల్లికి వందనం పథకం అమలు చేయడంతో ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో పై ప్రజల్లో నమ్మకాన్ని పెంచిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల మన్ననలు పొందు తుందన్నారు

# వైయస్సార్సీపి నాయకుల మాటలు హాస్యాస్పదం

## టిడిపి మండల కన్వీనర్ ఎస్పిజిఆర్




**పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్** బుధవారం నాడు మండల కేంద్రమైన పెండ్లిమర్రిలో వైయస్సార్సీపి నాయకులు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలపై విమర్శలు గుప్పిస్తూ""" జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం""" అనే పుస్తకావిష్కరణ చేసిన సందర్భంగా పలు పత్రికల ద్వారా వచ్చిన కథనాలపై పెండ్లిమర్రి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఎస్ పి జి ఆర్ స్పందిస్తూ.... వీరి మాటలు వింటుంటే గుర్రం గుగ్గిళ్ళు తింటుంటే గాడిదకు కడుపునొప్పి వచ్చిన సామెతల ఉందని,, చంద్రబాబు నాయుడు చేస్తున్నటువంటి అభివృద్ధి వీరికి కనపడటం లేదా అని ప్రశ్నించారు... తల్లికి వందనం పథకం ద్వారా కొన్ని లక్షల మంది తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేయటం, చివరకు ప్రతిపక్ష నాయకుల, కార్యకర్తల పిల్లలకు తల్లికి వందనం పథకం ద్వారా లబ్ది చేకూరటం కళ్ళుండీ చూడలేని కబోదులా వీరు అని ఆయన మండిపడ్డారు.. అలాగే మిగిలిన పథకాలను పూర్తి చేసి చంద్రబాబు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.. జగన్ నమ్మకానికి కాదు అప నమ్మకానికి కేరాఫ్ అడ్రస్ గా ప్రజల్లో ముద్ర వేసుకున్నా రని తల్లిని, చెల్లిని తరిమేసిన జగన్ ని నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరని కుంటి సాకులు చెబుతూ ప్రజల్లోకి రావాలనే మీ కుటిల యత్నాలు ఇకపై చెల్లవని , చంద్రబాబు ప్రవేశ పెట్టిన పథకాల ద్వారా మీరు కూడా లబ్ధి పొందుతూ ఇంటిపట్టునే వుంటే రాష్ట్రానికి మంచి రోజులు ఉంటాయని , వాటిని కూడా చెడగొట్టే ప్రయత్నం మానుకోవాలనీ హితవు పలికారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల పట్టన కాంగ్రెస్ కార్య క్రమంలో గురువారం రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్రెడ్డి, పులివెందుల మండలాద్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేశారు.రాహుల్ గాంధీ 55వ జన్మదీనం సందర్బంగా పులివెందుల మండలాద్యక్షులు తుమ్మ లూరు అనిల్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా కేకు కోసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు సంబరాలు చేసుకున్నారు. మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, పులివెందుల మండలాద్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతు రాహుల్ గాంధీ విజన్ ఉన్ననాయకుడు,యువతక ఆదర్శం, నిరంతరం దేశప్రజాసామ్యాలపై పోరాడుతూనే ఉంటాడు, కాంగ్రెస్పార్టీకి ఆశ కిరణం,ధృవ తార అని,రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి నీ చేసెంతవరకు వై యస్



షర్మిల రెడ్డి నేత్రత్వంలో అహర్నిశలు పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమ ములో పాల్గొన్న వేంపల్లి, చక్రాయపేట,వేముల మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి లు రామకృష్ణ, రామాంజనేయులు రెడ్డి,వెంకటేష్,పులివెందుల నాయకులు ఖాదర్ బాషా,చక్రి,అక్షిత్,విజయ్,వేమయ్య,ఎన్సుయి నాయకులు చందు,ప్రతాప్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దీర్ఘ వ్యాధులపై సర్వే

**సింహాద్రిపురం మేజర్న్యూస్** లోమడ గ్రామసచివాలయ పరిధిలోని మూడు గ్రామాలైన లోమడ, కడప నాగయపల్లి కాంబల్లి లలో ఎన్ సి డి 3.0. అనగా దీర్ఘకాలిక వ్యాధులైన బిపి, షుగర్, క్యాన్సర్పై జరిగిన సర్వే పరిశీలనకై ప్రభుత్వ వైద్య కళాశాల సామాజిక వైద్య విభాగ బృందం వారు డాక్టర్ సురేష్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ నేతృత్వంలో 8 మంది డాక్టర్ల బృందంచే పరిశీలన చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి గ్రామంలోనూ ఇంటింటికి వెళ్లి దీర్ఘకాలిక పరీక్షలను పరీక్షించి వారికి తగిన సూచనలు సలహాలు అందిం చారు. ఈ వైద్య పరీక్షలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులైన డాక్టర్ లక్ష్మీకర్ డాక్టర్ విజయ్ డాక్టర్ రాహుల్ డాక్టర్ జ్యోతి డాక్టర్ నరసింహ డాక్టర్ శోభ డాక్టర్ యుకేష్ డాక్టర్ సౌగందిక ఈ సర్వేలో పాల్గొన్నారు. ప్రాథమిక



ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ జి స్రవంతి, డాక్టర్ వై ప్రత్యూష, మరియు వైద్య సిబ్బంది అందరూ వారికి సహకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ

## జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి

కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్) భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు, లోక్సభ సభ్యుడు, మాజీ ఏఐసీసీ అధ్య క్షుడు రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా గురువారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిమండలం సుశీల్కుమార్ ఆధ్వ ర్యంలో కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నెహ్రూ కుటుంబ వారసుడిగా కాకుండా, సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటూ ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థాన్ని అందించాలనే ఆత్మీయ లక్ష్యంతో రాజకీయ రంగం లో అడుగు పెట్టారన్నారు. ఆయన మాజీ ఏఐసీసీ అధ్యక్షుడిగా, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ప్రస్తుతం లోక్సభ సభ్యుడిగా సేవలం దిస్తూ యువతకు ఆదర్శంగా నిలిచారు. "భారత్ జోడో యాత్ర" ద్వారా దేశవ్యాప్తంగా పయనించి, మత సామరస్యం, రాజ్యాం గ పరిరక్షణ, ప్రజాస్వామ్యం కోసం తన అంకితభావాన్ని చాటి చెప్పారు. రాహుల్ గాంధీ దేశానికి నూతన ఆశయాలను, విలువలను ప్రతి పాదించిన నాయ కుడు. సామాన్యుల హక్కుల కోసం పోరాటం చేసే అంకితనేతా.



ఆయన జన్మదినాన్ని సేవా దినంగా పాటించాలి" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, డిసిసి ఉపాధ్యక్షులు కదిరి ప్రసాద్ గౌడ్, పిసిసి మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫీక్ఖాన్, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు సంజయ్ కాంత, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, షేక్ నీలం, హమిద్, హరి ప్రసాద్, ముబారక్, సిద్ధిక్, గద్దే సునీత, గౌరీ దేవి, సద్దాం పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో కృషి: ఎంపిడిఓ



కలసపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కలసపాడులో గురువారం ఎంపీడీవో కార్యాలయం నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బోధన బోయిన నిర్మలాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశము నందు మండలంలోని ప్రజా సమస్యలపై చర్చిం చారు. యంపిడిఓ మహబూబ్బీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేయాలని అధికారులకు సూచనలు అందించారు. మండల అధ్యక్షులు బోదన బోయిన నిర్మలాదేవి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో నీటి సమస్య పారిశుద్ధ్యం పై సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామ పంచాయతీలలో ఏ సమస్య రాకుండా చూడా లన్నారు కార్యక్రమంలో మండల అన్నిశాఖల. అధికారులు మండల అధికా రులు, ఈవోపీఆర్డి మురళీమోహన్ అన్ని గ్రామ పంచాయతీ, సర్పంచులు, ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# యోగాతోనే ఆరోగ్య సిద్ధి

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్



**వేంపల్లె మేజర్ న్యూస్:** దైనందిన జీవితంలో ప్రతిరోజు యోగా చేస్తేనే ఆరో గ్యం సిద్ధిస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ అన్నారు. గురు వారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి, విధ్యార్థులతో కలిసి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్వం ము నులు, సాధువులు తమకు ఎలాంటి ఆరోగ్య రుగ్మతలు రాకుండా ఉండేందుకు రోజు యోగా చేసే వారన్నారు. ఏపి సిఎం చంద్ర బాబు యోగాంధ్ర పేరుతో రాష్ట్రంలోని 105 పర్యాటక ప్రాంతాల్లో 38రోజల పాటు యోగా ప్రాముఖ్యతను అధికారుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 21న విశాఖ పట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని పాల్గొను న్నట్లు వెల్లడించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా, ఈశ్వర్రెడ్డి, ప్రసాద్ రెడ్డి, చంద్ర పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యం గురించి అవగాహన




**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి నుండి వచ్చిన మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఎన్. కవితా ప్రసన్న దువ్వూరు ఆసుపత్రి నందు మానసిక ఆరోగ్యము పైన ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ కు అవగహన కల్పించారు. ప్రతి చిన్న విషయానికి వత్తిడి కి గురికాకుండా, దురలావాట్లను మానుకుండే విధంగా కౌన్సి లింగ్ ఇచ్చారు, అటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే సోమవారం, బుధవారం శుక్రవారం జిల్లా ఆసుపత్రి ప్రొద్దుటూరు నందు ఓపికి వస్తే ఉచితముగా అవసరము అయిన వారికీ మందులు, కౌన్సిలింగ్ ఇస్తామని అన్నారు. ప్రతి నెల మూడవ గురువారం దువ్వూరు ఆసుపత్రి కి వస్తాను అని చెప్పారు. అనం తరం ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిణి, సూపర్వైజర్ రాజ గోపాల్, శివ గంగరాజు, ఆశా కార్యకర్తలు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పథకాల ఇబ్బందుల పరిష్కారానికి.. ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్

### జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్



**కడప ప్రతినిధి-మేజర్ న్యూస్** రాష్ట్రంలో రీసర్వే పూర్తి కాబడిన గ్రామముల యందు జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడియున్న రైతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన అన్నదాత సుఖీభవ", "తల్లికి వందనం" మొదలైన పథకము లను పొందుటలో ఎదురుకొనుచున్న ఇబ్బందులు తొలగించుటకు గాను ప్రభుత్వము ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ ను చేపట్టినదని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి గాను. రెవెన్యూ డిపార్ట్మెంట్ సబ్ డివిజన్ సేవ కొరకు నిర్ధారించిన రూ. 500/- రుసుముకు మినహాయింపు ఇచ్చి కేవలము నామ మాత్రపు ధరఖాస్తు రుసుము రూ. 50/- సంబందిత గ్రామ సచివాలయము లలో చెల్లించిన యెడల , జాయింట్ పట్టా దారుల భూములను ఉచితముగా సబ్ డివిజన్ చేయబడును. ఈ ఉచిత సేవ సదవకాశము ఈ జూన్ 30వ తేదీ లోపు ధరఖాస్తు చేసు కొన్న వారికి మాత్రమేనని జిల్లా జాయింట్ కలెక్టర్ వారు ఆ ప్రకటనలో తెలిపారు.

# పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ

### మహిళలు, చిన్నపిల్లలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి

### అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు





**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం పోరుమామిళ్ల సర్కిల్ స్టేషన్‌ను సందర్శించారు. పలు రికార్డులను ఎస్పీ పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రైమ్ రేట్ తగ్గినప్పటికీ ట్రాఫిక్ సమస్య, అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావడం, మండలంలో అక్కడక్కడ భూసమస్యలు ఉన్నాయని వాటిపై ప్రత్యేకమైన అశ్రద్ధ పెడదామన్నారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ సమస్య ఎక్కువ మందిని వేధిస్తుందని, వాటిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు నుండి వచ్చే లింక్స్ ను లిఫ్ట్ చేయవద్దన్నారు. ఈ సైబర్ క్రైమ్ వలన సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు ఎక్కువగా మోసపోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ వారికి తెలియజేయ లన్నారు. మహిళలు, చిన్నపిల్లలపై జరిగే నేరాలపై పెద్ద ఎత్తున దృష్టి పెట్టడం జరుగుతుందని దీనిపై రాష్ట్రస్థాయిలో ఐజి ర్యాంక్ అధికారిని ఇన్చార్జిగా నియమించడం జరిగిందన్నారు. ప్రతి మహిళ, చిన్నపిల్లలపై జరిగే నేరాలను క్షుణ్ణంగా పరిశీలించి నేరస్తులకు శిక్షపడేలా చేయడం జరుగుతుందన్నారు. నేరాలకు పాల్పడే ముద్దాయిలను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. అలాంటి నేరాలకు పాల్పడే వారిపై ఫోక్స్ కేసు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. రౌడీయిజం, మట్కా, గ్యాంబ్లింగ్ , క్రికెట్ బెట్టింగ్ సహించే ప్రసక్తే లేదన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అలాంటి వారి గురించిపోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్, సీఐ శ్రీనివాసులు, ఎస్సై కొండారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు...నేడు ఐఏఎస్, ఐపీఎస్‌లు

### ప్రధానోపాధ్యాయుడు షామీర్ హుస్సేన్..



**బద్వేల్ మేజర్ న్యూస్..**నాడు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే నాడు ఐఏఎస్ ఐపీఎస్ అధికారులే నిదర్శనంఅని ప్రస్తుతం హంగు ఆర్భాటాల కోసమే తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను విస్మరించి ప్రైవేటు విద్యాసంస్థలు లలో చేర్పించడం పరిపాటిగా మారిందిఅని చెన్నంపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు షామీర్ హుస్సేన్ అన్నారు. పాఠశాల ప్రారంభమైన సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీ వాసవి క్లబ్ వనితాక్లబ్, ప్రముఖ వస్త్రవ్యాపారి ముచ్చర్ల సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం బెంగళూరు పట్టణానికి చెందిన తిరుమల ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు ఉచితంగాపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు షామీర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లోఎక్కువ శాతం తల్లిదండ్రులు ప్రైవేట్ విద్యా సంస్థలు వారి చేసే హడావిడికి ఆకర్షితులై లక్షలాది రూపాయలు చెల్లించి ప్రభుత్వ పాఠశాలలో చదివించేందుకు ఆసక్తి చూపకపోవడం మా పిల్లలు కార్పొరేట్ పాఠశాలల నందు ఫలానా పాఠశాలలో చదివిస్తున్నామని గొప్పలు చెప్పేందుకే ఇష్టపడుతున్నారు అన్నారు. రాష్ట్రప్రభుత్వం మంచి ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులను నియమించి ఉన్నత విలువలతో కూడినవిద్యా బోధన చేస్తున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు ఇష్టపడకపోవడం బాధాకరమన్నారు. ప్రతి విద్యార్థితల్లి దండ్రులు ఆర్థికంగా భారం కాకూడదని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉండేందుకు చిన్నతనము నుండి ఆంగ్ల భాషను అందించింది ప్రత్యేక రూపకల్పన చేశారన్నారు. ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కొరకు ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు వారు వేసుకునేందుకు యూనిఫామ్ బట్టలు, బూట్లు, బెల్ట్ తదితర సామాగ్రిని ఉచితంగానే అందజేసి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందిస్తున్నారని విద్యార్థులతల్లిదండ్రులు గ్రహించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి చిన్నారులు ఉజ్వల భవిష్యత్తు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ప్రముఖ వస్త్రా వ్యాపారి ముచ్చర్ల సుధాకర్ చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు నాగ పార్వతి, శారదా దేవి, లక్ష్మీ నరసయ్య, పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఆయాలు. వార్త సర్కులేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు, శ్రీ వాసవి క్లబ్ అధ్యక్షుడు సిద్దయ్య ,వనిత క్లబ్ అధ్యక్షురాలు ధనమ్మ,చాటకొండ వెంకట సుబ్బయ్య మాజీ అధ్యక్షులు భార్గవ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఐసిఎల్ (అల్ట్రాటెక్) కార్మికులకు మధ్య చర్చలు సఫలం

### డ్యూటీకి వెళ్ళిన కార్మికులు ఉద్యోగులు

### ఐసిఎల్ అల్ట్రాటెక్ ప్రధాన కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు






**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల ఐసిఎల్ (అల్ట్రాటెక్) సిమెంట్ యాజమాన్యంకు కాంట్రాక్ట్ కార్మికులకు మధ్య కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన చర్చలు సఫలం అయినవి. దీంతో గురువారం ఉదయం ఐసిఎల్ (అల్ట్రాటెక్) సిమెంట్ పరిశ్రమ ప్రధాన కార్యాలయం వద్ద కూటమి నాయకులుతో కలిసి కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గత 14 రోజులుగా కార్మికులు విధులను బహిష్కరించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. తమ న్యాయమైన కోరికలు తీర్చేందుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ భూపేష్ రెడ్డికు కార్మికులు కృతజ్ఞతలు తెలిపినారు. తమ డిమాండ్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో ఒప్పుకున్న పరిశ్రమ యాజమాన్యానికి కూడా కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. మండల ఇంచార్జ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం కార్మికులు ఉద్యోగులు అందరూ తమ విధులకు వెళ్లారు.

# జిల్లా ఇంటలెక్చువల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా బాల అశ్వర్థ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్** వైఎస్ఆర్ జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం విభాగానికి ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా బాల అశ్వర్థ రెడ్డి నియమితులయ్యారు. ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్‌మోహన్ రెడ్డికి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి, వైయస్ మనోహర్ రెడ్డి కి, వైయస్ మదమోహన్ రెడ్డి( మధు)కి, దేవిరెడ్డి శంకర్ రెడ్డికి హృదయపూర్వక కృత జ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. నాకిచ్చిన ఈ పదవికి నేను పూర్తిగా న్యాయం చేస్తానని, మీ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నేను శాయ శక్తులా కృషి చేస్తా అన్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటా అన్నారు.

# టిడిపి జెండాల కేసులో ఆరుగురికి కర్నూలులో వైద్య పరీక్షలు

### న్యాయవాది ఓబుల్ రెడ్డి




**పులివెందుల మేజర్ న్యూస్** మే నెల 28వ తేదీన పులివెందులలో టిడిపి జెండాల తొలగింపు కేసులు అరెస్టు కాబడినటువంటి వ్యక్తులకు కర్నూలు జనరల్ హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు నిర్వహించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని న్యాయవాది ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన వివరాలను న్యాయ వాది ఓబుల్ రెడ్డి మీడియాకు తెలియజేస్తూ టిడిపి జెండాల కేసులో అరెస్టు కాబోయేటు వంటి వ్యక్తులను పులివెందుల పోలీస్ సిబ్బంది విచక్షణారహితంగా కొట్టడం జరిగిందని సంబంధిత విషయాన్ని జమ్మలమడుగు కోర్టు విచారణ సందర్భంగా బాధించబడిన వ్యక్తులు న్యాయమూర్తికి తెలియజేయగా పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు పోలీసుల మరియు అధికార యంత్రాంగ ఒత్తిడికిలోనై పోలీసు యంత్రాంగానికి అనుకూలంగా నివేదికను అందించడం జరిగిందని దీనిపై వైకాపా నాయకులు హైకోర్టుకు విన్నవించగా జిల్లా వెలుపల గల ఆసుపత్రులలో అయితే పరీక్షలు చేయించాలన్న ఆర్డర్ కాపీని పులి వెందుల ఎస్ఐ విష్ణు నారాయణకు అందించడం జరిగిందని రెండు రోజుల లోపల వైద్యపరీక్షలు పూర్తిచేసి నివేదిక అందించాలన్నారు.

# పాలకూరను తరచూ తినాల్సిందే..!

## రక్తహీన సమస్యలు రాకుండా ఉంటాయి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మనం తరచూ ఆహారంలో భాగంగా ఆకుకూరతీసుకుంటూ ఉంటాం. వారానికి రెండు సార్లు అయినా తప్పకుండా ఆకుకూరలను ఆహారంలో భాగంగా తీసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆకుకూరలు ఎక్కువగా ఐరన్ ను కలిగి ఉంటాయి. ఐరన్ లోపం కారణంగా మనకు రక్త హీనత సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. గర్భిణీలు, పిల్లలు ఎక్కువగా రక్తహీనత సమస్య బారినపడుతూ ఉంటారు. వీరు తరచూ ఆకు కూరలను తినడం వల్ల రక్తహీనత సమస్య రాకుండా ఉంటుంది. మనం ఆహారంగా తీసుకునే ఆకుకూరల్లో పాలకూర కూడా ఒకటి. ఆకుకూరల్లో పాలకూరకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. పాలకూరను మితంగా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు. పాలకూర మన శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. పాలకూరను ఆహారంగా తీసుకోవడం వల్ల కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పాలకూరలో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఈయాంటీ ఆక్సిడెంట్లు యాంటీ క్యాన్సర్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. దీని వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకోవచ్చు. అలాగే పాలకూరలో శరీరానికి అవసరమయ్యే అనేక రకాల విటమిన్స్, మినరల్స్ కూడా ఉంటాయి. మన శరీరాన్ని రోగాల బారిన పడకుండా చేయడంలో ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. పాలకూరను తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. భావోద్వేగాలు అదుపులో ఉండడంతోపాటు మానసిక ఒత్తిడి తగ్గుతుంది. పాలకూరకు రక్తాన్ని శుద్ధి చేసే గుణం కూడా ఉంది. దీనిలో పుష్కలంగా ఉండే ఐరన్ రక్తహీనత సమస్య రాకుండా కాపాడుతుంది. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచడంలో, బీపీని నియంత్రించడంలో పాలకూర మనకు సహాయపడుతుంది. జ్వరం, శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడే వారు పాలకూరను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్స్ వయస్సు మీద పడడం వల్ల వచ్చే మతిమరుపును తగ్గిస్తాయి. పాలకూరను తినడం వల్ల ముఖం కాంతివంతంగా మారుతుంది. పాలకూరతో మనం పప్పును, పకోడీలు, పాలక్ రైస్, వేపుడు, పాలక్ పనీర్ వంటి వంటలను తయారు చేసుకుని తింటూ ఉంటాం. అయితే ఆకుకూరలను వండేటప్పుడు వాటిని ఎక్కువగా ఉ డికించరాదు. ఎక్కువగా ఉడికించడం వల్ల వాటిల్లో పోషకాలు ఆవిరైపోతాయి. కనుక ఆకుకూరలు తక్కువగా ఉడికించాలి. పాలకూరలో ఎక్కువగా కాల్షియం ఉంటుంది. కనుక మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యతో బాధపడే వారు పాలకూరను మితంగా తీసుకోవాలి లేదా వారు తినకపోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ విధంగా పాలకూర మనకు ఎంతో ఉ పయోగపడుతుందని.. దీనిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

# ప్రజల హృదయాల్లో - ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి

### ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు - రక్తదానం చేసిన యువకులు - భారీ కేక్ కటింగ్ చేసిన - పుత్తా




**కమలాపురం, మేజర్‌న్యూస్:** ప్రజల హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్న యువకుడు విద్యావంతుడు కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, గురువారం ఆయన జన్మదినం సందర్భంగా నాయకులు వేల మంది కార్యకర్తలు ఒక పండుగలాగా ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు, కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో టిడిపి కార్యకర్తలు పుత్తా అభిమానులు భారీ కేకు ఏర్పాటు చేయడంతో ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిడపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పాల్గొని కార్యకర్తల మధ్యలో కేక్ కటింగ్ చేశారు, అలాగే ఎల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంను ప్రారంభించారు, ఎంతోమంది యువకులు రక్తదానం చేశారు, ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తూ ప్రజల హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్న మన ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయడం చాలా సంతోషకరంగా భావిస్తున్న అన్నారు, యువకుడు విద్యావంతుడు అంతకుమించి ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న వాడు మన ఎమ్మెల్యే అని తెలిపారు, మీరు చూపిస్తున్న ఆదరణ మీ ప్రేమ ఎప్పటికీ ఇలాగే ఉండాలని అభినందించారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కమలాపురం నియోజకవర్గం లో ప్రతి గ్రామం అభివృద్ధి వైపు నడిపించే సామర్థ్యం వ్యక్తి యువకుడు మన ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కృషి చంద్రబాబు ఆదరభిమానం మన నియోజకవర్గంలో కొప్పర్తి ఇండస్ట్రియల్ కు కేంద్ర రాష్ట్ర సహకారంతో ఎన్నో పెట్టుబడుల ద్వారా ఇండస్ట్రీల ద్వారా యువకులకు ఉద్యోగ అవకాశాలు అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు, కూటమి ప్రభుత్వం లో మేధావి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా రాష్ట్రమంతా అభివృద్ధి బాటలో నడుస్తుందని కమలాపురం నియోజకవర్గం లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని తెలిపారు, ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు వల్లూరు మండలం నుంచి టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, అలాగే కమలాపురం, పెండ్లిమర్రి, సీకే దిన్న, చెన్నూరు మండలాల్లోని టిడిపి వివిధ క్యాడర్ల వారు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో యువ నాయకులు పుత్తా సాయి నరసింహారెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్,జంపాల నరసింహారెడ్డి, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్త ఎల్లారెడ్డి, రైతు సంఘం నాయకుడు ప్రభాకర్ రెడ్డి, వాసుదేవా రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, మల్లేష్ రాయల్, తెలుగు యువత, ఎర్రబల్లి సుబ్బారెడ్డి, రెడ్డి కరీం, నబి రసూల్ , భాకరాపురం నాగ సుబ్బారెడ్డి, దాది రామయ్య,చిట్టిబాబు, సురేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# వరల్డ్ సికిల్ సెల్ డిసీజ్ డే పై అవగాహన

**వేంపల్లె మేజర్‌న్యూస్:** వరల్డ్ సికిల్ సెల్ డిసీజ్ డే సందర్భంగా తాళ్లపల్లి పిహెచ్సి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీ, ఏపి మైనారిటీ గురుకుల పాఠశాలలో వీటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు శాంతి, నిహారిక లు మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా వారసత్వంగా వచ్చే ఎర్ర రక్తకణాల రుగ్మత, తల్లిదండ్రుల నుంచి అను వంశికంగా సంక్రమిస్తుందని తెలిపారు. సాధారణంగా ఎర్ర రక్తకణాలు గుండ్రంగా ఉంటాయని, కానీ వీటి రక్త కణాలు కొడవలి ఆకారంలో ఉంటాయన్నారు. రక్త కణాలు సంఖ్య తగ్గడం, కళ్లు పసుపు రంగులోకి మారడం, తీవ్రమైన ఒళ్లు, కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, తరుచు అంటు వ్యాధులు తదితర వీటి లక్షణాలని వివరించారు. వీటి నిర్ధారణ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్ష చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇ షఫిఉన్నిషా, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (ఏపీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్) కడప - అన్నమయ్య జిల్లాలలో ప్రవేశానికి డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు (ఇంగ్లీష్ మీడియం) ఖాళీలకు బాలురు మరియు బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక చేయనున్నామన్నారు. దరఖాస్తులకు మే 19 వ తేదీ నుండి 23వ తేది లోపల దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ప్రవేశ పరీక్ష తేదీ 25వ తేదీ (ఉ. 10:00 - మ. 12:00) వరకు ఉంటుందన్నారు. ఈ పరీక్షలు కడప నగరంలోని చిన్నచౌక్ బాలికల గురుకులం పాఠశాల, రామాపురం బాలుర గురుకుల పాఠశాలలో ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా సమన్వయ అధికారి లేదా సంబంధిత గురుకులాల ప్రధానాచార్యులను సంప్రదించాలన్నారు.

# జిల్లా వాలంటీర్ విభాగ కార్యదర్శిగా రాజుల విద్యాసాగర్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** జిల్లా వాలంటరీ విభాగ కార్యదర్శిగా నాపై నమ్మకంతో పదవీ కట్టబెట్టిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, వైయస్ అవినాష్ రెడ్డికి, వైకాపా నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రాజుల విద్యాసాగర్ రెడ్డి అన్నారు. గురువారం గండి ఆంజనేయస్వామిని గుడి పన్నులను పరిశీలించేందుకు వచ్చిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని ఆయన కలిసి దుశాల్వాతో పూలహాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి కట్టిపెట్టినందుకు అనునిత్యం పార్టీ కార్యక్రమాలలో కొనసాగుతూ ఉంటా అన్నారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితే వాలంటరీ వ్యవస్థ మళ్లీ మొదలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేమనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళిత సైన్యం నూతన కమిటీ ఏర్పాటు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దళిత సైన్యం నూతన కమిటీని గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మోటకట్ల ఆశీర్వాదం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కడప జిల్లా అధ్యక్షుడిగా గాలిపోతుల క్రిస్టఫర్, ప్రధాన కార్యదర్శిగా ఓబులేసు, ప్రొద్దుటూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా గాలిపోతుల గురవయ్య, మండల అధ్యక్షుడిగా ఆకుమల్ల సుధాకర్ లను నియమించినట్లు ఆశీర్వాదం తెలిపారు. తల్లికి వందనం పథకం లో సాంకేతిక లోపాలను తొలగించి అందరికీ త్వరితగతిన అందేలా చూడాలని, ఎస్సీ కార్పోరేషన్ నిధులు త్వరితగతిన విడుదల చేయాలని కోరారు.

# రాజ్యాంగ పరి రక్షకుడు రాహుల్ గాంధీ

### కాంగ్రెస్ పార్టీ పెండ్లిమర్రి మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** దేశం పట్ల తపన.. ప్రజల పట్ల ప్రేమ..యువతకు స్ఫూర్తిగా.. సత్యం పట్ల నిబద్ధత.. విలువల పట్ల విధేయత. ప్రజాస్వామ్యం అంటే ఎనలేని నమ్మకం. సామాన్యుల ఆకాంక్షలకు గొంతుకగా..రాజ్యాంగ విలువలకు పరి రక్షకుడిగా యువతకు మార్గదర్శిగా భారతదేశానికి నాయకుడిగా ముందుకు సాగుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్రతో యావత్ భారత జాతిని జాగృతం చేసుకుంటూ కాంగ్రెస్, పార్టీకి పూర్వ వైభవం తెచ్చిన మహానేత కాం గ్రెస్, పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, నేడు పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

## తల్లిదండ్రులు, గురువులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులు, గురువులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై పిల్లలకు అవగాహన కల్పించాలని 1 పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. ఎస్. శ్రీనివాసులు సూచించారు. గురువారం స్థానిక పవర్ హౌస్ రోడ్డు లోని ఊటుకూరు వీరయ్య ఉన్నత పాఠశాలలో మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ మరియు మహిళలు మరియు పిల్లలపై నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థిని విద్యార్థులకు గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ సర్వసభ్య సమావేశానికి పటిష్ట బందోబస్తు

### కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు వెల్లడి

**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** నేడు జరగనున్న కడప మునిసిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశానికి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు తెలిపారు. ఇద్దరు డి.ఎస్పీ లు, 12 మంది సి.ఐలు, 20 మంది ఎస్.ఐ లు, 53 మంది ఏ.ఎస్.ఐ/హెచ్.సి లు,, 110 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, 4 స్పెషల్ పార్టీలు బందోబస్తు విధుల్లో ఉంటారని కడప డి.ఎస్.పి వివరించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్ కెమెరా, 'నేత్రా', 'వజ్ర' వాహనం ద్వారా నిఘా ఉంచడంతో జరుగుతుందని డి.ఎస్.పి తెలిపారు. ఎవరూ కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి హెచ్చరించారు.

## 21నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి,

### ఎంపీడీవో వీర కిషోర్

**చాపాడు మేజర్ న్యూస్ :** 21వ తేదీన జరుగు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి వీర కిషోర్ గ్రామ సచివాలయ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు.11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా 21వ తేదీ శనివారం మండల పరిధిలోని అన్ని సచివాలయాలలో ఉదయం 6:30 నిమిషముల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమంలో ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి పాల్గొనవలెనని అయన కోరారు.అలాగే 20వ తేదీ అన్ని సచివాలయాల పరిధిలో యోగా మాక్ డ్రిల్ నిర్వహించాలని అదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సచివాలయ పరిది లోని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు సంబంధించిన ఆధికారులను, ఉద్యోగులను, ఉపాధ్యాయులను, విద్యార్థులను మరియు ప్రజలను ఆహ్వానించవలసినదిగా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు.

## మహిళల భద్రతకు శక్తి యాప్ ఓ రక్షణ కవచం

### సీఐ షేక్ రోషన్, ఎస్.ఐ. విద్యాసాగర్



కమలాపురం, మేజర్‌న్యూస్: మహిళలకు రక్షణగా ఉండే శక్తి ఆప్ పై స్థానిక ప్రగతి జూనియర్ కళాశాల మరియు హై స్కూల్ నందు గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కమలాపురం సిఐ రోషన్ మాట్లాడుతూ మహిళలకు శక్తి ఆప్ ఒక రక్షణ కవచం లాగా పనిచేస్తుందన్నారు. ఆపద సమయంలో అండగా ఉంటుందన్నారు. ఎస్ ఐ, విద్యాసాగర్ మాట్లాడుతూ సమాజంలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా మహిళలు, విద్యార్థిని,అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాఘవరెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దళితుల భూములపై అగ్రకులాల పెత్తనం సహించం

### దళిత భూములను కజేస్తున్న అగ్రకుల పెద్దలు - సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** దళితుల భూములపై అగ్రకులాల సీత కన్ను ఏమాత్రం పడనీయబోమని, వారి దురాగతాల వల్ల దళితులు భూములు, ఇల్లు సర్వం కోల్పోయారని, వారి పెత్తనాన్ని సహించేది లేదని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య అన్నారు, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయం నందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను నాలుగోవ రోజు అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనాది కాలం నుంచి దళితుల భూములను వారికి సంబంధించిన ఆస్తులను అగ్రవర్ణాల వారు కారు చౌకగా కొల్లగొడు వచ్చారని, వారి బలహీనతలను ఎరగా చూపి అరా-కొర చిల్లర, మద్యం ముట్టజెప్పి భూములను రాయించుకునే వారని, ఐతే ప్రస్తుత రోజుల్లో దళితులంతా ఉన్నత చదువులు చదువుకొని విజ్ఞానవంతులు అయ్యారని దళితులను మాయమాటలతో మద్యంతో లోపరుచుకోనే రోజులు కావని, అగ్రకులాల జోక్యాన్ని ఏమాత్రం సహించమని అయన తెలిపారు. పాత కడప దళిత రైతులు వారు సుమారు 15 ఏళ్లపాటు అనుభవించిన భూమి కోసం పోరాటం చేస్తున్నారని, వారి భూమి వారికి దక్కేంతవరకు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ వారికి మద్దతుగా నిలుస్తుందని ఈ దీక్షలలో ఒకరోజు మా పార్టీ నాయకత్వంతో దీక్షలు నిర్వహిస్తామని, వారికి మద్దతుగా చేస్తున్న ప్రతి కార్యక్రమంలో మేము మద్దతు తెలుపుతామని, రానున్న రోజుల్లో దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం నిర్వహించే ప్రత్యక్ష పోరాటంలో పాల్గొంటామని ఆయన తెలిపారు. దీక్షలో పాల్గొన్నవారు ఓబులేసు, రాముడు, వెంకటసుబ్బయ్య, బాలకృష్ణ, దివాకర్, కార్యక్రమంలో దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్, మడగలం ప్రసాద్, రాయలసీమ మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, తస్లిమ్, లక్ష్మీదేవి, రైతు సంఘం నాయకులు ప్రతాప్ రెడ్డి చిన్న సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ యోగ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలి..!

### మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని ఎస్ బి వి ఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఈ నెల 21వ తేదీనప్రపంచ యోగ దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూపాల్గొనాలి అని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు లి21/06/2025 శనివారం ఉదయం 6:00 గంటలకు యస్.బి.వి.ఆర్ కళాశాల ప్రాంగణంలో గల మైదానంనందు యోగ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీగారు మరియు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్ర బాబు నాయుడు గారు మరియు ఇతర ప్రముఖులు విశాఖపట్నం నందు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమానికి హాజరగుచున్నారురని ఈ సందర్భంగా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకుఅందుకు అనుబంధం గా బద్వేల్ పురపాలక సంఘం నందు అన్నీ సచివాలయాలు,కళాశాలు, పాఠశాల నందు యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.కావున ఈ కార్యక్రమాలకు అందరూ గౌరవ ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు , మీడియా సిబ్బంది ,విధ్యా సంస్థల అధిపతులు ,వ్యాపారులు, స్వచ్ఛంధ సంస్థలు,మేధావులు ,విద్యార్థులు మరియు ప్రజలు మొదలగు అందరూ కూడా హాజరయి జయప్రదం చేయవలసింది గా విజ్ఞప్తి చేశారు.

## అనాధ వృద్ధులకు అన్నదాన ప్రసాదం వితరణ చేయడం మా పూర్వజన్మ సుకృతం

### రుచికరమైన భోజనం, స్వీట్స్, పండ్లు అందజేసిన ప్రముఖ వస్త్ర వ్యాపారి ముచ్చర్ల సుధాకర్



**బద్వేల్, మేజర్‌న్యూస్:** తన అనాధ వృద్ధులకు అన్నదాన ప్రసాదం వితరణ చేయడం మా పూర్వజన్మ సుకృతంఅని బద్వేల్ పట్టణంలోని ప్రముఖ వస్త్ర వ్యాపారి ముచ్చర్ల సుధాకర్ తెలిపారు. ప్రస్తుత సమాజంలో తమకడుపున పుట్టిన పిల్లలను ప్రయోజకులను చేసి వారి కడుపున పుట్టిన పిల్లలను సమాజంలో గౌరవ ప్రతిష్టలు ఉండే విధంగా విధంగా ఉన్నత స్థానంలో ఉండేందుకు సాయి శక్తుల శ్రమించి విద్యాబుద్ధులు నేర్పించి వారిని ఒక ఉన్నత స్థానంలో కష్టపడిన తల్లిదండ్రులను వయోవృద్ధుల అవగానే పిల్లలకు తల్లిదండ్రులు కి వారు భారం కావడంవారిని పట్టించుకోకపోవడంతో వృద్ధాప్యంలో వారు అనాధలుగా మారి అనాధ ఆశ్రయం పొందడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ప్రముఖ వస్త్ర వ్యాపారి ఆర్యవైశ్య ప్రముఖులు ముచ్చర్ల సుధాకర్ రావు సతీమణి సుజాత 43,వ వివాహం వార్షికోత్సవ%శీ% సందర్భంగా బద్వేలు పట్టణంలోని తెలుగు గంగ కాలనీలోని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలోని అనాధ వృద్ధులకు రుచికరమైన భోజనం, స్వీట్లు, తినుబండారాలు, పండ్లు వితరణ కార్యక్రమాన్ని వారి చేతులమీదుగా పలువురికి అందజేయడం జరిగింది, అనంతరం ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులను పలువురిని ప్రేమ ఆప్యాయతగా పలకరించి వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది, ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తామన్నారు, అనంతరం ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముచ్చర్ల సుధాకర్ రావు సతీమణి సుజాత ల పెళ్లిరోజు పురస్కరించుకొని ఆశ్రమంలో ఆసర కోల్పోయిన అనాధ వృద్ధులకు భోజనం పండ్లు వితరణ కార్యక్రమాన్ని వితరణ చేయడం సంతోష్కరమన్నారు, వారికి భగవంతుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు తెలియజేస్తూ అనంతరం ముచ్చర్ల సుధాకర్ సుజాత గారికి పలువురు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముచ్చర్ల ప్రవీణ్, రమణ తోపాటు పలువురు పాల్గొన్నారు అల్లారుముద్దుగా చూసుకోవాల్సిన తల్లిదండ్రులు వారి వారి స్వలాభం వల్ల ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకుతమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల అంద చేస్తామని ముచ్చర్ల సుధాకర్రావు అన్నారు, గురు వారం ఆర్యవైశ్య ప్రముఖులు ముచ్చర్ల సుధాకర్ రావు సతీమణి సుజాత 43,వ వివాహం వార్షికోత్సవ%శీ% సందర్భంగా బద్వేలు పట్టణంలోని తెలుగు గంగ కాలనీలోని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలోని అనాధ వృద్ధులకు రుచికరమైన భోజనం, స్వీట్లు, తినుబండారాలు, పండ్లు వితరణ కార్యక్రమాన్ని వారి చేతులమీదుగా పలువురికి అందజేయడం జరిగింది, అనంతరం ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులను పలువురిని ప్రేమ ఆప్యాయతగా పలకరించి వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది, ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తామన్నారు, అనంతరం ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముచ్చర్ల సుధాకర్ రావు సతీమణి సుజాత ల పెళ్లిరోజు పురస్కరించుకొని ఆశ్రమంలో ఆసర కోల్పోయిన అనాధ వృద్ధులకు భోజనం పండ్లు వితరణ కార్యక్రమాన్ని వితరణ చేయడం సంతోష్కరమన్నారు, వారికి భగవంతుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు తెలియజేస్తూ అనంతరం ముచ్చర్ల సుధాకర్ సుజాత గారికి పలువురు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముచ్చర్ల ప్రవీణ్, రమణ తోపాటు పలువురు పాల్గొన్నారు